క్లుప్తంగా

కల్యాణ మండపానికి శంకుస్థాపన

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప స్లాబు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన దివంగత కుతుంబాక జనార్దన్‌రావు జ్ఞాపకార్థం సతీమణి నాగమణి, కుమారుడైన కుతుంబాక రాంప్రసాద్, మధులత చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.

పరుగు పందెంలో బోదులబండవాసి ప్రతిభ

నేలకొండపల్లి: ఏపీలోని తిరుపతిలో జరిగిన పరుగు పందెంలో మండలంలోని బోదులబండకు చెందిన గండారపు వెంకట్ ప్రతిభ చూపారు. ఆదివారం జరిగిన 5కి.మీ పరుగు పందెంలో ద్వితీయ స్థానం పొందాడు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ అనంతు కాశయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఖాజామియా, సొసైటీ డైరెక్టర్ గండారాపు రామారావు, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి గుండు మహేష్‌తో పాటు స్థానికులు అభినందించారు.

వెలుగుమట్ల పార్కు సందర్శన

ఖమ్మంఅర్బన్: నగరంలోని వెలుగుమట్ల అటవీపార్కులో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ విక్రమ్‌సిద్ధార్థతో పార్కులో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చర్చించారు. పార్కుకు పర్యాటకుల సంఖ్యను పెంచడంతో పాటు తగిన నిధులు రాబట్టేందుకు ఒక ప్రణాళిక రూపొందించుకుంటున్నట్లు డీఎఫ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో వీవీపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు, చంద్ర రాంబాబు, నాగేశ్వరరావు, సంక్రాంతి నాగేశ్వరరావు, ఉన్నం జగన్, నల్లమోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామదాసు మందిరం..

నేలకొండపల్లి: స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరాన్ని ఆదివారం ఇండియన్ బిల్డర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి రామదాసు చరిత్రను పూజారిని అడిగి తెలుసుకున్నారు.

ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి

ఖమ్మంక్రైం: ఎలాంటి అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదని నగర ఏసీపీ రమణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షల నేపథ్యాన వివిధ వర్గాల ప్రజలు, రాజకీయపార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

నివాళి

- కాంగ్రెస్ పార్టీ నాయకుడికి..

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామసహాయం నాగిరెడ్డికి పలువురు నేతలు నివాళులర్పించారు. ఆదివారం పాతర్లపాడులో జరిగిన దశదిన కార్యక్రమంలో బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్‌గౌడ్, వెంకటనారాయణ, సుమన్‌రెడ్డి, కట్కూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

- శ్రీసిటీ ఎండీ తండ్రికి..

ఖమ్మంరూరల్: మండలంలోని శ్రీసిటీ ఎండీ గరికపాటి వెంకట్రావు తండ్రి గరికపాటి రాఘవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం కరుణగిరిలో జరిగిన ఆయన దశదిన కర్మలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్‌లు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	40	బచ్చలికూర	3
వంకాయ	24		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	38	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	54	తోటకూర	3
దొండ	38		20
పొట్లకాయ	34	గోంగూర	4
చిక్కుడు	48		20
గోరుచిక్కుడు	28	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	36		40
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	68		25
క్యాప్సికం	64	-ఖమ్మం వ్యవసాయం	

సర్వే షురూ..



ఇందిరమ్మ ఇంటి నమూనా

కేఎంసీలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

- నేటి నుంచి లబ్ధిదారుల సర్వేకు ఆదేశాలు
- 60 డివిజన్లకు ప్రత్యేక అధికారుల నియామకం
- ప్రజాపాలన దరఖాస్తుల ప్రకారం సర్వే
- వివరాలన్నీ యాప్‌లో పొందుపరచనున్న యంత్రాంగం

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రక్రియ షురూ అయింది. ఇప్పటికే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల యాప్‌ను రూపొందించి ప్రారంభించగా.. నేటి (సోమవారం) నుంచి లబ్ధిదారుల సర్వేకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఖమ్మం మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య 60 డివిజన్లకు సంబంధించి ప్రత్యేక అధికారులను నియమించగా.. వీరు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సర్వే చేయనున్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా..

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన సమయంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులో వివరాలను నమోదు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. తొలుత లబ్ధిదారుల పేర్లను ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌లో పొందుపరిచారు. ఆ వివరాల ప్రకారమే అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలించనున్నారు.

స్థలం పరిశీలన..

ప్రజాపాలన దరఖాస్తులో గృహలక్ష్మి కింద ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో కనిపించనున్నాయి. ఆ పేర్ల ఆధారంగా లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వారికి ఉన్నది సొంత స్థలమా, ప్రభుత్వ పట్టా స్థలమా, రిజిస్టర్డ్ స్థలమా, వారసత్వ స్థలమా..? అనే అంశాలను అధికారులు పరిశీలించనున్నారు. ఆతర్వాత వివరాలను యాప్‌లో పొందుపరచడంతో పాటు ఆ స్థలం ఎన్ని గజాలో కూడా అందులో నమోదు చేయనున్నారు.

60 డివిజన్లకు అధికారుల నియామకం..

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లలో లబ్ధిదారులను సర్వే చేసేందుకు కమిషనర్ అధికారులను నియమించారు. టీపీఓలు, ఆర్‌ఐలు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు, మెప్మా సీఓలను ఒక్కో డివిజన్‌కు ఒక్కొక్కరిని సర్వే అధికారిగా నియమించారు. ఇక డీఈలు, ఏఈలను పది డివిజన్లకు ఒకరు చొప్పున పర్యవేక్షణఅధికారిగా నియమించారు. వీరు ప్రభుత్వం విధించిన గడువులోగా లబ్ధిదారుల సర్వే పూర్తి చేయాల్సి ఉంది. మొబైల్ యాప్ ద్వారా చేసే సర్వే కోసం ఒక్కో అధికారికి లాగిన్ ఐడీతో పాటు పాస్‌వర్డ్ ఇవ్వనున్నారు.

హామీలు వెంటనే అమలు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని టీయూసీఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, జి.రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో వెంకన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలోవారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణ బిల్లును తెలంగాణలో వ్యతిరేకిస్తూ శాసన సభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మోటార్ వర్కర్లలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఢిల్లీ సరిహద్దుల్లో పంటల గిట్టుబాటు ధరపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అక్రమంగా మోదీ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, కె.శ్రీనివాసు, ఆవుల అశోక్, పుల్లయ్య, లాల్మియా, రామదాసు, గోసు పుల్లయ్య, పుల్లారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామయ్య

సుబ్లేడులో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడు ప్రాథమిక పాఠశాలలో చిగురుపాటి ఇండో యూఎస్ ఆస్పత్రి ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు కంప్యూటర్ ద్వారా చెవి, ముక్కు, గొంతు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరన్న, వెంకటనారాయణ, సుమన్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన టీజేఎఫ్ నేతలు

ఖమ్మం సహకారనగర్: మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో జర్నలిస్టుల బృందం ఆదివారం నగరంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, వెన్నబోయిన సాంబశివరావు, నాయకులు ఉదయ్‌కుమార్, కృష్ణారావు, రామిశెట్టి విజేత, ఉపేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

పార్టీ సభ్యత్వంతో బీమా సౌకర్యం..

రఘునాథపాలెం: తెలుగు దేశం పార్టీ సభ్యత్వంతో రూ. 5లక్షల బీమా సౌకర్యం పొందొచ్చని టీడీపీ రాష్ట్ర నాయకుడు కూరపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బూడిదంపాడు గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ నల్లమోతు వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వంద రూపాయల సభ్యత్వ నమోదుతో రెండేళ్ల పాటు రూ.5లక్షల ప్రమాద బీమా పొందొచ్చన్నారు. నాయకులు గుత్తా సీతయ్య, వడ్డె విజయ్, గ్రామ నాయకులు తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మొత్కూరి వెంకటేశ్వర్లు, మాటేటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



పూజలు చేస్తున్న మాలధారులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్‌లోని చైతన్యనగర్‌లో శ్రీధర్మశాస్త అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యాన ఆదివారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి మండపం వద్ద వేలాది మంది అయ్యప్ప స్వాములు కోదాడకు చెందిన భాస్కర్ గురుస్వామి ఆధ్వర్యాన భజన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాక గురుస్వామి పాకం తిల్లం నారాయణన్‌నంబూద్రి, కేరళ పీఠం పూజారి నీలమల ఇల్లం హరిప్రసాద్ నంబూద్రి సమక్షంలో ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతురావుల పర్యవేక్షణలో ఈ మహా పడి పూజ నిర్వహించారు. అనంతరం స్వాములు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం అందించారు.

గ్రామమంతా అయ్యప్ప నామస్మరణే..

కామేపల్లి: మండలంలోని గరిడేపల్లి గ్రామంలో సుమారు 70 మంది అయ్యప్ప మాలధారులుగత 41 రోజులుగా నిష్ఠగా స్వామి వారికి పూజలు జరుపుకున్నారు. ఈ నేపథ్యాన ఆదివారం ధరావత్ వీరన్న, లేతాకుల మహబూబ్‌రెడ్డి, బానోత్ వీరన్న గురుస్వాముల ఆధ్వర్యాన నిర్వహించిన భజనలు, సంకీర్తనలతో గ్రామమంతా అయ్యప్ప నామస్మరణతో పులకించిపోయింది.

ట్రైబల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ నూతన కమిటీ ఎన్నిక

కూసుమంచి: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా రీజినల్ కమిటీని ఆదివారం కూసుమంచిలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తేజావత్ వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా కోక్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్, ఉపేందర్, కోశాధికారిగా బాలాజీ, మహిళా ప్రతినిధిగా చంద్రకళ, గౌరవ సలహాదారుడిగా శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందా రాథోడ్, భద్రూ పవార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా విక్రమ్



వై.విక్రమ్

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై.విక్రమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో జరిగిన పార్టీ ఖమ్మం డివిజన్ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రస్తుతం సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా బాధ్యతలు వహిస్తున్న విక్రమ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఆర్థిక చేయూత



చెక్కు అందిస్తున్న ట్రస్ట్ బాధ్యులు

ఖమ్మం సహకారనగర్: నగరానికి చెందిన నిరుపేద విద్యార్థిని హర్షిణికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన రూ.20వేల చెక్కును అందించారు. ఆదివారం నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన పెన్షనర్ల సదస్సులో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అర్వీణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎంవీ నరసింగరావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్తంభాద్రి ప్రీమియర్ లీగ్



మాట్లాడుతున్న నిర్వాహకులు

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో ఆదివారం స్తంభాద్రి ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఒత్తిడిని దూరం చేసి కొంత ఉపశమనం కల్పించేందుకు ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్లకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్లు కూరపాటి ప్రదీప్‌కుమార్, ఎంజీవీ ప్రవీణ్, ఆర్.రవికుమార్, జంగాల సునీల్‌కుమార్, గోపగాని సరేందర్, నందనందన్, రాజ్‌కుమార్, కుసుమరాజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

రఘునాథపాలెం: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చింతగుర్తిలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలు పారదర్శకంగా ఉండాలని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, నాయకులు షేక్ మదర్‌సాహెబ్, ఎల్.నాగేశ్వరరావు, ఆడెపు సంగయ్య, ఎస్.ముత్తిలింగం, కవిత, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఖమ్మం సహకారనగర్: విద్యాశాఖలో సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు ఆదివారం సైతం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో కీలక భూమిక పోషిస్తున్నారని, ఇందులో కీలకంగా సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ల సేవలు చాలా కీలకమన్నారు. కాగా, ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జిల్లా అధ్యక్షుడు గంధ్ర వెంకటరమణారెడ్డి, తదితర సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.మహబూబ్‌పాషా, ప్రధాన కార్యదర్శి వీరస్వామి, నాయకులు సాంబశివరావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

'చలో అసెంబ్లీ' పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మమయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): రాష్ట్రంలో విద్యాశాఖమంత్రిని నియమించాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 10న నిర్వహించనున్న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ కోరారు. ఆదివారం నగరంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నా.. ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, కనీసం పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారు కాని ఆరు నెలలుగా బకాయిలను విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్, నాయకులు పృథ్వీ, శ్రీను, నరేందర్, ప్రసాద్, స్టాలిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సన్మానాలు..

- పైనంపల్లివాసికి అవార్డు



అవార్డుతో బాబురావును సన్మానిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు 52 సార్లు రక్తదానం చేసినందుకు గాను బ్లడ్ సోల్జర్ అవార్డు అందుకున్నారు. మనం స్వచ్ఛంద సంస్థ స్థాపించి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఆదివారం నార్కట్‌పల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకలాజీ అండ్ రీజినల్ కేన్సర్ వైద్యశాల డాక్టర్ అరుణ, సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజుల చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

- ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గౌడ కులస్తులకు..



ఉద్యోగాలు పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్ (ఖమ్మం మామిళ్లగూడెం): ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 62 మంది గౌడ కులస్తులకు ఖమ్మం జిల్లా గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా) ఆధ్వర్యాన ఆదివారం ఖమ్మం మంచికంటిభవన్‌లో ఘనంగా సత్కరించారు. అలాగే పదో తరగతిలో అత్యధిక మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, మధుసూదన్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, గణేష్, కత్తి నెహ్రూ, శ్రీనివాస్, వడ్డెబోయిన నర్సింహారావు, వెంకన్న, రమేష్, తిరుపతమ్మ, భాగ్యలక్ష్మి, ఝాన్సీ, సుజాత, రమణ, తదితరులు పాల్గొన్నారు.

- విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు..



తల్లిదండ్రులను సన్మానిస్తున్న త్రివేణి యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులకు చదువుతో పాటు సద్గుణం కూడా ముఖ్యమేనని త్రివేణి పాఠశాలల డైరెక్టర్లు గొల్లపుడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నగరంలోని త్రివేణి పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో తమ పాఠశాల నుంచి 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులను ఆదివారం సన్మానించిన సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథచార్యులు పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాళ్లు రాజేంద్రప్రసాద్, సరిత, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

- పాలేరు డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి..

నేలకొండపల్లి: ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించిన పాలేరు డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టిగుండ్ల విజయ్‌ను ఆదివారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఖమ్మంలోని తన చాంబర్‌లో సన్మానించాక మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పూల'కరింత..!

రఘునాథపాలెం బైపాస్ రోడ్డులో బంతిపూల తోట చూపరులను ఆకట్టుకుంటోంది. ఎల్లో, ఆరెంజ్ కలర్‌లో కనిపిస్తూ అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఈ తోటను చూసిన వారంతా ఓ సెల్ఫీ అయినా దిగాలనిపించేలా పూలు కాశాయి. సాధారణంగా దసరా పండుగ వరకు బంతిపూల సీజన్ ఉంటుంది. అయితే దిగుబడి ఎక్కువగా రావడంతో ఇప్పటికీ తోటలో పూలు పూస్తూనే ఉన్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్

